## పైసా ఖర్చు లేకుండా పట్టా చేతికొచ్చింది..



చెన్నారావుపేట: ధరణి వచ్చినంక పైసా ఖర్చు లేకుండా చేతికి భూమి పట్టా వచ్చింది. ఇప్పుడు భూములన్నీ భద్రంగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకునేలా మంచిగ చేసింద్రు. భూమి అమ్మాలన్నా, కొనాలన్నా పైసా ఖర్చు లేకుండా పట్టా బుక్కు వస్తది. మీసేవ సెంటర్‌కు పోయి ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుంటే మరుసటి రోజు తహసీల్దార్ ఆఫీసులో భూమి రిజిస్ట్రేషన్ అయితంది. పట్టాదారు పాస్‌బుక్స్ పోస్టుల్లో ఇంటికే వచ్చే సౌలతిని కేసీఆర్ సారు కల్పించిండు. గతంలో పట్టా చేసుకోవాలంటే పైసలు ఖర్చు చేసి నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగెటోళ్లం. ఇప్పుడు భూముల అమ్మకం, కొనుగోళ్లలో దళారులతో సంబంధం లేకుండా మన పేరుమీదకు భూమి మారుతుంది. ధరణి వచ్చినంక భూములకు రక్షణ పెరిగింది. రద్దు చేస్తామని కాంగ్రెసోళ్లు అనడం సరి కాదు.

**- భూక్యా దేవ్‌సింగ్, పాపయ్యపేట, చెన్నారావుపేట మండలం**

## కాంగ్రెస్ వస్తే చెలక కాడ పడిగాపులే..



చెన్నారావుపేట, నవంబర్ 28: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చెలక కాడ పడిగాపులు కాయాల్సిందే. గత పాలకుల హయాంలో రాత్రి కరెంట్, లోవోల్టేజ్ కరెంట్‌తో చాలా ఇబ్బందులు పడ్డాం. సరిపడినన్ని సబ్‌స్టేషన్లు లేక ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక సీఎం కేసీఆర్ కరెంట్ సమస్యలు తీర్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల సంఖ్య పెంచి, 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇస్తున్నడు. వీలున్నప్పుడు పొలాలు, చేన్లకు నీళ్లు పారించుకుంటున్నం. సాగు నీరు, పెట్టుబడికి రైతుబంధు ఇస్తుండడంతో ఏటా రెండు పంటలు సంతోషంగా పండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై కనీస అవగాహన లేక 3 గంటల కరెంట్ అని, 10 హెచ్‌పీ మోటర్లని ఏవేవో మాట్లాడుతున్నడు.

**- అనుముల కుమారస్వామి, ఖాదర్‌పేట, చెన్నారావుపేట మండలం**



# నేతన్నలకు బీఆర్ఎస్ సర్కారు అండ

**కార్పెట్లు కొని ఆదుకున్న సీఎం కేసీఆర్**

**పద్మశాలీలు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు**

**తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



కొత్తవాడ తోటమైదానంలో పద్మశాలీలతో కలిసి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే నరేందర్

పోచమ్మమైదాన్, నవంబర్ 28: నేతన్నకు బీఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తున్నదని, సీఎం కేసీఆర్ వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కొత్తవాడలోని తోట మైదానంలో సోమవారం రాత్రి పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీలు నరేందర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ నేతన్నలతో తనకు ఎంతో అనుబంధం ఉందని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చానన్నారు. కొత్తవాడ నేత కార్మికులు తయారు చేసిన కార్పెట్లు ప్రభుత్వానికి అవసరం ఉన్నా, లేకున్నా గోదాముల్లో నిల్వ ఉంచి ఖరీదు చేసి ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతీ సత్యనారాయణ, యెలుగ శ్రీనివాస్, చిప్ప వెంకటేశ్వర్లు, బేతి అశోక్, గోరంటల మనోహర్, బొల్లు సతీష్, కార్పొరేటర్లు గుండు పూర్ణచందర్, బాలిన సురేశ్, బస్వరాజు కుమారస్వామి, ఆకుతోట శిరీష్ పాల్గొన్నారు. అలాగే, 21వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే గోస పడుతామని, కరోనా కాలంలో కనిపించని కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా, సరోగసీ మెంబర్ డాక్టర్ హరిరమాదేవి, నాయకులు జూపాక అనిల్‌కుమార్, యాకుబ్‌పాషా, తోట హరీ, ఆజాం, ముష్కె ప్రమీల, సమ్మక్క, కవిత, లీలావతి, గౌలెన రవి, సరిత, సౌమ్య పాల్గొన్నారు.

### వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

కాశీబుగ్గ: ఓసిటీ మైదానంలో వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. మంగళవారం ఓసిటీ ఇండోర్ స్టేడియంలో ఆయన వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులతో కొద్దిసేపు క్రికెట్ ఆడారు. అలాగే, 19వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అలాగే, వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో నన్నపునేని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం నరేందర్‌ను వ్యాపారులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌బాబు, జారతి రమేశ్, వ్యాపారులు పాల్గొన్నారు.

### మీ ఇంటి బిడ్డను మరోసారి ఆశీర్వదించాలి

గిర్మాజీపేట: 'మీ ఇంటి బిడ్డను.. మీ మధ్యనే పెరిగిన వాడిని.. గురువారం నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలోని సీరియల్ నంబర్ నాలుగుపై నొక్కి మరోమారు ఆశీర్వదించాలి' అని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ 33వ డివిజన్ పెరుకవాడ ప్రజలను కోరారు. మంగళవారం ఆయన కార్పొరేటర్ ముష్కమల్ల అరుణా సుధాకర్ ఆధ్వర్యంలో డమ్మీ ఈవీఎంతో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి వడ్డె కోటేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు మీరిపెల్లి వినయ్‌కుమార్, పెరుకవాడ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మణెమ్మ పాల్గొన్నారు.



గిర్మాజీపేట: 4వ నంబర్‌పై నొక్కాలని వృద్ధుడికి డమ్మీ ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే



వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- **ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

వరంగల్, నవంబర్ 28(నమస్తే తెలంగాణ): జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. ఆమె కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ఎన్నికల ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎలాంటి సమావేశాలు నిర్వహించొద్దని సూచించారు. స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో పబ్లిష్ చేసుకోవచ్చని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయొద్దన్నారు. పోలింగ్ ముగిశాక అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధమన్నారు. ఓటర్ స్లిప్స్‌లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండొద్దన్నారు. పోలింగ్ స్టేషన్‌లోకి మొబైల్ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎలాంటి ఘటనలు జరుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా నిత్యం ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలతో పర్యవేక్షించడంతోపాటు ప్రతి మండలానికి క్విక్ రెస్పాన్స్ సిస్టం టీమ్ నియమించామన్నారు. జిల్లాలో 791 పోలింగ్ స్టేషన్లలో 7,56,608 ఓటర్లు ఉన్నారని, 401 లోకేషన్లు ఉన్నాయని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డులు 94,289కు ఇప్పటివరకు 94,285 పంపిణీ చేశామని, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా 98 శాతం ఓటర్లకు అందించామన్నారు. ఓటు వేసేందుకు 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాలన్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం కలెక్టరేట్‌లో వినియోగించుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో చిన్నచిన్న సమస్యలు తలెత్తినా నివృత్తి చేసుకొని ఇప్పటి వరకు 85 శాతం మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లో అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింట్ ఏజెంట్ నియామక నిబంధనలు, ఆర్‌వోల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు తదితర విషయాలపై సమగ్రంగా కలెక్టర్ వివరించారు. పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించమన్నారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీపీఆర్వో అయూబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకుడు విశ్వనారాయణ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డులపై విచారణ

వరంగల్, నవంబర్ 28: సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డులపై విచారణ చేపట్టినట్లు తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఒకే పేరుతో వచ్చిన డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డు జారీపై సంబంధిత బీఎల్‌వోను విచారించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుడు సాంబయ్య ఆడెపు, శాంబయ్య ఆడెపు, సమబయ ఆడెపు పేర్లతో ఒకే ఇంటిపై దరఖాస్తు చేసినట్లు తేలిందని పేర్కొన్నారు. అయితే, ఓటరు స్లిప్‌ల పంపిణీ సమయంతో ఆ ఇంటి నంబర్‌పై ఒకే ఓటరు స్లిప్‌ను అందజేశారని తెలిపారు. డబుల్‌గా గుర్తించి పక్కన పెట్టారని తెలియజేశారు. ప్రాసెసింగ్‌లో ఈఆర్ఎం సాఫ్ట్‌వేర్ నకిలీ సమస్యను గుర్తించలేదని, అతడి వద్ద ఓటరు గుర్తింపు కార్డులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు.

## దారులన్నీ కేఎంసీ వైపే..

- **సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**
- **గులాబీమయమైన తూర్పు నియోజకవర్గం**

గిర్మాజీపేట/కరీమాబాద్, నవంబర్ 28: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులందరూ మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలోని క్రీడా మైదానంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివెళ్లారు. దీంతో వరంగల్ నగరం మొత్తం గులాబీమయమైంది. 25, 26, 28, 33 డివిజన్ల నుంచి నాయకులు, అభిమానులు వేలాదిగా తరలివెళ్లారు. కార్పొరేటర్లు బస్వరాజు శిరీష-శ్రీమాన్ దంపతులు, బాలిన సురేశ్, ముష్కమల్ల అరుణా సుధాకర్, గందె కల్పనా నవీన్ ఆయా డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోలాటాలు, డప్పుచప్పుళ్ల మధ్య బహిరంగ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, శ్రీపతి శ్రీహరి, ఎండీ మస్తాన్, జన్ను శ్యామ్, మీరిపెల్లి వినయ్‌కుమార్, 33వ డివిజన్ ఇన్‌చార్జి వడ్డె కోటేశ్వర్, మణెక్క, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, బర్మా స్వామి, బాగల్ కల్యాణ్, జన్ను స్కైలాబ్ పాల్గొన్నారు. అలాగే, కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్ధం రాజు, రవి, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో ఆయా డివిజన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. అండర్ రైల్వేగేట్ మైనార్టీ ఇన్‌చార్జి ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో మైనార్టీలు సభకు తరలివెళ్లారు. దీంతో అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని దారులన్నీ గులాబీమయంగా మారాయి.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న బయ్యాస్వామి

### ర్యాలీగా సీఎం కేసీఆర్ సభకు..

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ: వరంగల్‌లో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు పలు డివిజన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. 12వ డివిజన్ నుంచి కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశాయిపేట నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేస్తూ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు. 22వ డివిజన్ నుంచి కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సభకు వెళ్లారు. అలాగే, 21వ డివిజన్ నుంచి కార్పొరేటర్ ఎండీ ఫుర్ఖాన్ ఆధ్వర్యంలో నరేందర్‌ను గెలిపించాలని కోరుతూ నినాదాలు చేశారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలో జరిగిన బహిరంగ సభకు 19, 20వ డివిజన్ల నుంచి ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున కదలారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్లు బయ్యాస్వామి, ఓని భాస్కర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎండీ ఇక్బాల్, పెండ్యాల సోనుబాబు, కట్కూరి సాయి, చిమ్మని గోపి, సంతోష్, పరికరాల వంశీ పాల్గొన్నారు.